

## చిన్నారిపై లైంగిక దాడికి యత్నం

### కామాంధుడిపై కేసు నమోదు...

**పెళ్లకూరు,పెన్ పవర్, ఆగస్టు 21**

దశాబ్దాలు గడుస్తున్న, శాస్త్ర సాంకేతిక రంగం పురోగతి చెందుతున్న, మనిషిలోని మానవత్వం పలుమార్లు క్రూరత్వంగా రూపుదాలిస్తోంది. నేడు కొందరు వయస్సును పరిగణ లోకి తీసుకోకుండా వారి కామ కోరికలకు తల్లి, చెల్లి, కూతురు అన్న తేడాలను విస్మరించి మైనర్లపై కూడా లైంగిక దాడులకు తెగబడుతున్నారు. ఇందుకు నిదర్శనం గాని పెళ్లకూరు మండలం వడ్డి పాలెం గ్రామానికి చెందిన 45ఏళ్ల పైబడిన ఓ వ్యక్తి ఏడేళ్ల చిన్నారిపై లైంగిక దాడి చేశాడన్న తల్లిదండ్రుల ఇచ్చిన ఫిర్యాదుకు పెళ్ళ కూరు పోలీసులు పోక్సో నమోదు చేశారు. కామాంధుడు చిన్నారికి చాక్లెట్ ఆశ చూపి లైంగికంగా ప్రేరేపిస్తూ చేయాలని ప్రయత్నంతో తెలుసుకున్న తల్లిదండ్రులుఅతడిని దేహశుద్ధి చేశారు. ఈ సంఘటనపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పెళ్లకూరు సబ్ ఇన్స్పెక్టర్ దారం. ఆదిలక్ష్మి తెలియజేశారు.

పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా। తిరుపతి। చిత్తూరు। వై.ఎస్.ఆర్. కడప

# రైతన్నలపై కూటమి ప్రభుత్వ తీవ్ర నిర్లక్ష్యం

### - సాగు, తాగునీరు విడుదల చేయకుంటే రైతులతో కలిసి ఉద్యమిస్తాం

### - మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి హెచ్చరిక



**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ ఆగస్టు 21**

రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులతో రైతాంగం తీవ్ర దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నా కూటమి ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం దారుణమని వైఎస్సార్సీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మండిపడ్డారు. వర్షాలు లేక పంటలు ఎండిపోతుంటే, సాగునీటి కోసం రైతన్నలు ఆశగా ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం నంద్యాల వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ....ప్రాజెక్టులలో నీరున్నా కాలువలకు విడుదల ఏదీ? ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్ట్‌లో 875 అడుగుల వద్ద తగినంత నీటి నిల్వలు ఉన్నప్పటికీ, కాలువలకు లేదా రిజర్వాయర్లకు నీటిని విడుదల చేయడంలో ప్రభుత్వం పూర్తి విఫలమైందని విమర్శించారు. ప్రాంతీయ రిజర్వాయర్లలో నీటి మట్టాలు ఆందోళనకరంగా ఉన్నాయని గణాంకాలతో వివరించారు:

-వెలుగోడు రిజర్వాయర్: 17 టీఎంసీల సామర్థ్యానికి గానూ కేవలం 4 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి.

-గోరుకల్లు రిజర్వాయర్: 12.5 టీఎంసీల సామర్థ్యానికి గానూ 6 టీఎంసీల నీరే అందుబాటులో ఉంది.

-అవుకు రిజర్వాయర్: 4.5 టీఎంసీల సామర్థ్యం ఉండగా, ప్రస్తుతం కేవలం 1 టీఎంసీ మాత్రమే ఉంది.

**రాయలసీమకు తీరని ద్రోహం...**

దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 40 వేల క్యూసెక్కులకు పెంచి రాయలసీమను దశాబ్దాల కరువు నుండి కాపాడారని గుర్తుచేశారు. కానీ నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిలిపివేసి ప్రాంతానికి తీవ్రద్రోహం చేశారని ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రభుత్వం 800 అడుగుల నుంచే నీటిని తోడుకుంటున్నా, ఏపీ ప్రభుత్వం మన వాటా నీటిని సరిగ్గా వినియోగించుకోలేకపోతోందన్నారు. చంద్రబాబు అధికారం చేపట్టిన ప్రతిసారీ రాష్ట్రం తీవ్ర కరువు కాటకాల బారిన పడుతుందని ఎద్దేవా చేశారు.

**యూరియా కోసం క్యూలైన్లు రైతులపై కేసులు..**

గత ఏడాది పంటలకు గిట్టుబాటు ధరలు లేక అప్పుల పాలైన రైతులకు, నేడు ఎరువులు, పురుగుమందుల కోసం రోడ్డెక్కాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. యూరియా కోసం ఆన్‌లైన్ అప్లికేషన్లు పెట్టించడం, పంపిణీలో రాజకీయ రంగులు పులమడం సిగ్గుచేటన్నారు. మద్దతు ధర అడిగిన రైతులపై కేసులు పెట్టి జైళ్లకు పంపిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఉద్యమానికి సిద్ధం...**

నంద్యాల అర్బన్, రూరల్ పరిధిలోనే సుమారు 30 వేల ఎకరాల్లో పంటలు సాగు కావలసి ఉందని, వెంటనే నీటిని విడుదల చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నంద్యాల పట్టణ తాగునీటి అవసరాలు, మిట్నాల చెరువు నీటి ఎద్దడి తీర్చేందుకు ప్రభుత్వం వద్ద ఉన్న ప్రణాళిక ఏంటో స్పష్టం చేయాలన్నారు. తక్షణమే కాలువలకు నీటిని విడుదల చేయకపోతే, రైతులను సమీకరించి స్వయంగా వెళ్లి నీటిని విడుదల చేస్తామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో నంది రైతు సమైక్య అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ పురుషోత్తం రెడ్డి, వైసీపీ డోన్ నియోజకవర్గం పరిశీలకుడు దేశం సుధాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, రాష్ట్ర ఎస్.టి సెల్ సెక్రటరీ శంకర్ నాయక్, మధు మరియు పలువురు రైతు నాయకులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### ద్విచక్ర వాహనదారునికి కౌన్సిలింగ్

### నాయుడుపేట పట్టణ ఎస్సై ఎం.శివశంకర్ రావు



**నాయుడుపేట, పెన్ పవర్, ఆగస్టు 21**

ద్విచక్ర వాహనదారుల తోపాటు వాహనదారులందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నాయుడుపేట పట్టణ ఎస్సై ఎం. శివశంకరరావు సూచించారు. శుక్రవారం ఆయన నాయుడుపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ట్రాఫిక్ పై పరిశీలన చేశారు. ఈ సందర్భంగా 5 మంది కుటుంబ సభ్యులతో ప్రమాద భరితంగా వెళుతున్న ద్విచక్ర వాహన దారుని గుర్తించి,ఆపి కౌన్సిలింగ్ ఇచ్చారు. పరిమితికి మించి ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేయడం ప్రమాదకరమని హెచ్చరించారు. కుటుంబ సభ్యుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వాహనదారునికి సూచించారు. వాహన రిజిస్ట్రేషన్ పేపర్లతో పాటు లైసెన్సు కలిగి ఉండాలని తెలిపారు. వాహనం నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని తెలియజేశారు. ఇకపై ప్రమాదకర ప్రయాణం చేయకూడదని హెచ్చరించి,మొదటి తప్పుగా క్షమించి కౌన్సిలింగ్ అనంతరం వారిని పంపించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ ఎస్సై శివ శంకర్ రావు తెలియజేశారు.

# చిల్లమూరు రామాపురంలో అనుమతులు లేని అక్రమ గ్రావెల్ త్రవ్వకాలు.

## అధికారుల సహకారమా.. పార్టీ నేతల అండదండలా

### రోడ్డు ధ్వంసం - చెరువు గుంతలమయం









**తిరుపతి( చిట్టమూరు) పెన్ పవర్,ఆగస్టు 21**

గూడూరు నియోజకవర్గంలోని, చిట్టమూరు మండల పరిధిలో ఉన్న చిల్లమూరు రామాపురం-పరిపాలనాపరంగా సూళ్లూరుపేట రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉంది. ఆ గ్రామ ఇరిగేషన్ చెరువు నుండి ఓ గుత్తేదారుడు అక్రమంగా, ఏ శాఖ అనుమతులు లేకున్నా వారం రోజులుగాభారీ యంత్రాలతో మట్టి తవ్వి తరలించుకుపోతున్నారు.

ఇటీవల సూళ్లూరుపేట ఆర్డిఓ కంటపడిన మట్టితో ఉన్న టిప్పర్ వాహనాన్ని ఆపి విచారించి ఎటువంటి అనుమతులు లేవన్నట్లు గుర్తించారు. అక్రమ మట్టి తరలింపు వ్యవహారం లో అధికారుల పాత్ర ఉందా,పార్టీ నేతల హస్తశీ ఉందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గుత్తేదారు అటు మైనింగ్, ఇటు ఇరిగేషన్, రెవిన్యూ శాఖల అనుమతులు లేకుండానేరామాపురం చెరువులో రోజుకు వందలాది యూనిట్లమట్టి తరలించకపోతున్న ఏ అధికారి స్పందించి చర్యలు చేపట్టకపోవడం వెనుక మతలబు ఏమిటన్నది అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చిట్టమూరు మండల రెవెన్యూ తాసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లినమాకు సంబంధం లేని విషయమని, ఇది ఇరిగేషన్ శాఖ అధికారులకు సంబంధించినదని తప్పుకున్నారురామాపురం చెరువు లోపల చదునుగా ఉన్నప్రాంతం అంతా టిప్పర్ మునిగిపోయేంత లోతైన గోతులు మయంగా మారింది. కాంట్రాక్టర్ మాత్రంనా పని నాది.. ఎవరు అడ్డొచ్చినా ఆపేదే లేదన్నట్లుగానిత్యం రాత్రి పగలు తేడా లేకుండా చెరువు మట్టిని తోడేస్తున్నారు. అక్రమ గ్రావెల్ త్రవ్వకాలు

సజావుగా సాగడానికి గుత్తేదారునికి అధికార పార్టీ

ఆశీర్వాదాలు ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇరిగేషన్ శాఖ అధికారులు ఈ తంతు మనకు ఏమాత్రం సంబంధం లేనట్లే అన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. రామాపురం గ్రామం నుండి మొలకలపూడి గ్రామం మీదుగానాయుడుపేట జాతీయ రహదారికి అనుసంధానంగా ఉన్న బీటీ రోడ్డు బీటలు వారి గుంతల మయంగా మారింది. బాగున్న రోడ్డు వారి వాహనాలు వెళ్లడంతోఅత్యధిక లోటు ఉన్న లారీల తాకిడికిబీటీ రోడ్డు సామర్థ్యం కోల్పోయి అస్తవ్యస్తంగా మారుతుంది. అంతేకాకుండా మల్లం నాయుడుపేట రోడ్డుపై మట్టి వాహనాలు అత్యధిక వేగంతో వెళ్లడంఆ రోడ్డుపై వెళ్తున్న ద్విచక్ర, పలు వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. కూటమి ప్రభుత్వం

పారదర్శక పాలన అందిస్తూ, ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ప్రతి పని చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు దిశా నిర్దేశం చేసిన, నేడు ఆయన ఆదేశాలు అమలు కాక దొరికినంత దోచుకో, అందినంత దాచుకో అన్న రీతిలో అక్రమ మట్టి వ్యాపారాలుజోరుగా సాగుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగాసాగుతున్న గ్రావెల్, మట్టి ద్రవ్వకాల మాఫియా సూత్రధారులను కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజానీకం అభిప్రాయాలు వెల్లడిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తక్షణం

అక్రమ వ్యాపారాలకు కళ్లెం వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# నాయుడుపేట సంచార జాతుల ఆవేదన..

### వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్..

నాయుడుపేటలో డివైడర్‌పైనే సంచార జాతుల జీవనం...

మృతదేహానికి ఫ్రీజర్ పెట్టేందుకు కరెంట్ లేక అవస్థలు...

మృతదేహానికి కరెంట్ కష్టాలు.. అధికారుల స్పందనపై ఆగ్రహం

కమిషనర్ స్పందించి విద్యుత్ సౌకర్యం కల్పించాలంటున్న బాధితులు...

ఇల్లు లేదు.. స్థలం లేదు.. ఇప్పుడు మృతదేహానికి కరెంట్ కూడా లేదా?





**నాయుడుపేట, పెన్ పవర్, ఆగస్టు 21**

తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలో ఇల్లు, స్థలం లేక డివైడర్లపైనే జీవనం సాగిస్తున్న సంచార జాతి కుటుంబాలకు కనీస సౌకర్యాలు కూడా అందడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఆ వర్గానికి చెందిన ఓ వ్యక్తి మృతి చెందడంతో మృతదేహాన్ని భద్రపరిచేందుకు ఫ్రీజర్ ఏర్పాటు చేసినప్పటికీ, విద్యుత్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బంధువులు మృతదేహం కోసం ఫ్రీజర్‌ను ఏర్పాటు చేయగా, దానిని వినియోగించేందుకు విద్యుత్ అవసరం ఏర్పడింది. దీంతో విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించగా అధికారులు స్పందించి లైన్‌మన్‌ను పంపించారు. అయితే, ఈ ప్రాంతంలోని విద్యుత్ లైన్ మున్సిపల్ పరిధికి సంబంధించినదని, ముందుగా మున్సిపల్ కమిషనర్‌ను సంప్రదించాలని లైన్‌మన్ సూచించినట్లు సంచార జాతి ప్రజలు తెలిపారు. కమిషనర్‌ను ఫోన్ ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించినప్పటికీ ఫోన్‌కు స్పందించలేదని వారు ఆరోపిస్తున్నారు. మరోవైపు మృతదేహం ఎక్కువసేపు ఫ్రీజర్ లేకుండా ఉండటంతో దుర్వాసన వస్తోందని, చుట్టుపక్కల ఉన్న దుకాణాల యజమానులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు చెబుతున్నారు. ఇల్లు, స్థలం లేక డివైడర్లపైనే జీవిస్తున్న తమకు కనీసం మృతదేహాన్ని భద్రపరుచుకునేందుకు అవసరమైన విద్యుత్ సౌకర్యం కూడా కల్పించకపోవడం ఎంతవరకు సమంజసమని సంచార జాతి ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ సౌకర్యం కల్పించడంతో పాటు, సంచార జాతి కుటుంబాల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని వారు కోరుతున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని చుట్టుపక్కల దుకాణాల యజమానులు కూడా విజ్ఞప్తి చేస్తున్నారు.

## మహానంది క్షేత్రంలో ఈరోజు శ్రావణ రెండో,వ శుక్రవారం సందర్భంగా

# సామూహిక వరలక్ష్మీ వ్రతం వైభవంగా జరిగింది.



**మహానంది పెన్ పవర్ ఆగస్టు 21**

నంద్యాల జిల్లా మహానంది ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల ఏజీఎన్ జ్యువెలర్స్ అధినేతలు అవ్వారు గౌరీనాథ్, సరస్వతి దంపతుల సహకారంతో జరిగిన సామూహిక వరలక్ష్మీ వ్రతం వైభవంగా జరిగింది. వందలాది మంది మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు,ధర్మకర్తలతో పాటు వందలాదిగా తరలివచ్చిన భక్తులందరూ ఎంతో మంగళకరంగా ఈ వ్రతాన్ని చేసుకున్నారు. ముందుగా ఆలయం లోపల నుండి అమ్మవారితో పాటు ప్రదక్షిణంగా అభిషేక మండపం చేరుకుని గణపతి పూజతో వ్రతం ఆరంభించి,పుణ్యాహవాచనం,వరలక్ష్మీ కలశ ప్రతిష్ఠ,అథాంగపూజ,తోరపూజలు చేసుకుని మహిళలు ఒకరికొకరు తోరమును కట్టుకున్నారు. పూజ అనంతరం అమ్మవారిని కోనేర్లో నిమజ్జనం చేశారు. పాల్గన్న వారందరికి దాతలు వాయనాలు సమర్పించినారు. దేవస్దానం నుంచి ప్రసాదం,భోజనం ఏర్పాటు చేశారు.

## నాయుడుపేట శ్రీ పోలేరమ్మ ఆలయంలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం పూజలు





**నాయుడుపేట, పెన్ పవర్, ఆగస్టు 21**

నాయుడుపేట పట్టణంలో వెలసి ఉన్న గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ ఆలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం పర్వదినం సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు,కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పోలేరమ్మ అమ్మవారి తోపాటు ఆలయాన్ని 11 వేల 11 వందల 11 డజన్ల గాజులతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఈ వో నవీన్ కుమార్,శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నానబాల సుబ్బారావు,కమిటీ సభ్యులు నిత్య కృష్ణారెడ్డి,ఆబోతుల బాబు,హైమావతి,వినుకొండ ధనుంజయ,బాలు శెట్టి,కంచర్ల సురేష్,పి మురళి తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలకు ముఖ్య గమనిక!




**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ ఆగస్టు 21**

18 ఏళ్లు నిండిన ప్రతి యువతి, యువకుడు తప్పక ఓటరుగా నమోదు చేసుకోండి!

ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం ముగిసిన అనంతరం కొత్త ఓటరు నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. అక్టోబర్ 1, 2008 నాటికి జన్మించి 18 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవచ్చు.

ఓటు హక్కును కలిగి ఉండటం ప్రతి పౌరుడి బాధ్యత. నేటే ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయండి.నంద్యాల నియోజకవర్గంలోని 18 ఏళ్లు నిండిన ప్రతి యువతి, యువకుడు తప్పక ఓటరు నమోదు చేసుకోవాలని కోరుతున్నాము. ఎన్.ఎం.డి ఫరూక్న్యాయ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు, ఆంధ్రప్రదేశ్

# ఆలయ బోర్డు సభ్యుడిగా చంద్రకు అవకాశం

## ఘనంగా సన్మానించిన వాల్మీకి సోదరులు, తోటి బేల్దారులు




**ప్యాపిలి,(పెన్ పవర్):**

శ్రీ మద్దిలేటి నరసింహస్వామి ఆలయ బోర్డు సభ్యుడిగా అవకాశం పొందిన క్రిష్టిపాడు చంద్రను వాల్మీకి సోదరులు, తోటి బేల్దారులు ఘనంగా సన్మానించారు. ఆలయ బోర్డులో సభ్యుడిగా అవకాశం లభించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.చంద్రతో పాటు బేల్దారి వృత్తిలో కొనసాగుతున్న పలువురు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. తమ వృత్తికి చెందిన వ్యక్తికి ఆలయ బోర్డులో అవకాశం దక్కడం గర్వంగా ఉందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చంద్రను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వాల్మీకి సోదరులు మాట్లాడుతూ.. చంద్ర తనకు లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని శ్రీ మద్దిలేటి నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తన వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మన్నెపు బాలరంగయ్య, కొండయ్య, బంగి నాగరాజు, పరంగి వెంకటేష్, రామాంజి, కృష్ణ, రాజు, శేఖర్, రమేష్, శివ, లచ్చి, రామ్ నాయుడు తదితర వాల్మీకి సోదరులు, తోటి బేల్దారులు పాల్గొని చంద్రకు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రత్యేక క్యాంపెయిన్ డేస్‌నుసద్వినియోగం చేసుకోవాలి

## కమిషనర్ కె.మయూర్ అశోక్

**గుంటూరు: పెన్ పవర్, ఆగస్ట్, 21,**

ఓటర్లు తమ ఓటు వివరాలను సరిచూసుకుని, అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక క్యాంపెయిన్ డేస్ నిర్వహిస్తున్నట్లు గుంటూరు తూర్పు నియోజకవర్గ ఈఆర్ఓ, నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ తెలిపారు. ఈ నెల 22, 23, 29, 30 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నగరంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూత్ లెవెల్ అధికారులు (బీఎల్ఓలు) అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.ముసాయిదా ఓటర్ జాబితాలో తమ పేరు, వివరాలనుసరిచూసుకోవడంతో పాటు కొత్తగా ఓటు నమోదు, పేరు లేదా ఇతర వివరాల్లో మార్పులు, చేర్పులు, సవరణలు మరియు అభ్యంతరాలను సమర్పించేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఓటర్లకు సూచించారు.ఓటర్లు తప్పనిసరిగా తమ ఓటు వివరాలను పరిశీలించుకుని, అవసరమైన సవరణలు చేసుకోవాలని ఈఆర్ఓ కె.మయూర్ అశోక్ కోరారు.

## గణపవరం వీరాంజనేయస్వామి ఆలయంలో

# పట్టపగలే చోరీ

**చిలకలూరిపేట రూరల్ , పెన్ పవర్, ఆగస్టు 21 :**

నాదెండ్ల : మండల పరిధిలోని గణపవరం గ్రామ కావూరు రోడ్డులో ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలో దుండగులు పట్టపగలే చోరీకి తెగబడ్డారు. ఆలయ తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించిన దొంగలు గర్భగుడిలోని రాగి శఠగోపం, ఇత్తడి దీపారాధన కుందులు, పూజా ప్లేట్లతో పాటు మైక్ సెట్ యాంప్లిఫైయర్‌ను అపహరించుకుపోయారు. శుక్రవారం సాయంత్రం పూజారి ఆలయానికి వచ్చి చూడగా తాళాలు పగులగొట్టి ఉండటంతో చోరీ ఘటన వెలుగుచూసింది. ఆలయ కమిటీ అధ్యక్షుడు కాట్రు శ్రీనివాసరావు అందించిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.?

# ఇంటింటికీ తెలుగుదేశం చేసిన కార్యక్రమాలు వివరిస్తూ వెళ్తున్న ఎన్.ఎం.డి ఫిరోజ్

**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ ఆగస్టు 20**



నంద్యాలలో ఎన్.ఎం.డి ఫిరోజ్ నాయకత్వంలో ప్రజల గడప వద్దకే చేరుకొని నేరుగా ప్రజా సమస్యలు తెలుసుకుంటూ నంద్యాల పట్టణం 40వ వార్డులో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మనియార్ ఖలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం. డి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ చౌక్ నుండి బంగారు అంగళ్ల వీధి, చిన్న ఆసుపత్రి ప్రాంతాల వరకు ప్రతి దుకాణం, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలు, మహిళలు, పేదలు, మైనారిటీలు, యువత కోసం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఎన్.ఎం.డి ఫిరోజ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజల వద్దకు ప్రభుత్వం రావాలనే ఉద్దేశంతోనే "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.మహిళలకు ఆర్థికంగా, సామాజికంగా మరింత ప్రాధాన్యత కల్పిస్తూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు మహిళల్లో భరోసా, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నాయని అన్నారు. పేదలు, మైనారిటీలు, బీసీలు, యువత, రైతులు, కార్మికులు ఇలా అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. నంద్యాల అభివృద్ధికి రాష్ట్ర న్యాయ శాఖ మంత్రివర్యులు, నంద్యాల ఎమ్మెల్యే ఎన్.ఎం.డి ఫరూక్ నాయకత్వంలో ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నామని, పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారుప్రజల సమస్యలను కేవలం వినడమే కాకుండా, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే వరకు అనుసరించడం తమ బాధ్యత అని తెలిపారు. రాబోయే రోజుల్లో మంత్రివర్యులు ఎన్.ఎం.డి ఫరూక్ నాయకత్వంలో నంద్యాలను మరింత అభివృద్ధి చేసి, అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని ఎన్.ఎం.డి ఫిరోజ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జాహేద్, జాఫర్, మనియార్ నవాజ్, అబ్బాస్,జాకీర్ ఆలీ ఖాన్, యూసఫ్, గోవిందా నాయుడు, జిలాన్, జాకీర్, గోరె మూర్తుజా, అబ్దుల్ కలాం తదితరులు పాల్గొన్నారు

# పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, పెన్ పవర్, ఆగస్ట్, 21,**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సివిల్ సర్వీసెస్ మెయిన్ పరీక్షలు శుక్రవారం విజయవాడ కేంద్రంలో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. నగరంలోని ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్నిజిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తనిఖీ చేశారు. తొలిరోజు పేపర్-1 ఎస్సే పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించి, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా ఏర్పాట్లను కొనసాగించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ మెయిన్ పరీక్షలు ఈ నెల 21వ తేదీ, 22వ తేదీ, 23వ తేదీ, 29వ తేదీ, 30వ తేదీల్లో అయిదు రోజులు పాటుపరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. తొలిరోజు మాత్రం ఉదయం సెషన్‌లో మాత్రమే పరీక్ష ఉందని.. మిగిలిన రోజుల్లో ఉదయం, మధ్యాహ్నం కూడా పరీక్షలు జరుగుతాయన్నారు. విజయవాడలోని పరీక్షా కేంద్రంలో 124 మంది అభ్యర్థులకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. పరీక్షా కేంద్రంలో నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీరు, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు తదితర అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూస్తున్నామన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునేలా వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేక ప్రజా రవాణా సదుపాయాలను కల్పించామని.. భద్రత పరంగా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు 91549 70454 నంబర్‌తో కంట్రోల్ రూమ్ కూడా సేవలందిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.పరీక్షల తొలిరోజు శుక్రవారం పేపర్ - 1 (ఎస్సే)కు 120 మంది అభ్యర్థులు హాజరుకాగా నలుగురు గైర్హాజరయ్యారు

# ఆర్‌టీఐహెచ్‌లో ఐదు రోజుల శిక్షణా శిబిరం ముగింపు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్),

**విజయవాడపెన్ పవర్, ఆగస్ట్, 21,**



ఎనికేపాడు ఆధ్వర్యంలో ఆగస్టు 17 నుంచి 21 వరకు నిర్వహించిన ఐదు రోజుల పారిశ్రామికవేత్తల శిక్షణా శిబిరం శుక్రవారం విజయవంతంగా ముగిసింది. ప్రపంచ పారిశ్రామికవేత్తల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ శిక్షణా శిబిరంలో పీబీ సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులతో పాటు సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పారిశ్రామిక ఆలోచనా విధానం, సమస్యలను గుర్తించడం, వినూత్న పరిష్కారాలను రూపొందించడం, వ్యాపార ఆలోచనలను అభివృద్ధి చేయడం వంటి అంశాలపై వారికి అవగాహన, శిక్షణ అందించారు.కార్యక్రమంలో భాగంగా 21 వినూత్న వ్యాపార ఆలోచనలను విద్యార్థులు నిపుణుల ముందు ప్రదర్శించారు. పౌర సేవలు, ప్రజా రవాణా, ఆరోగ్యం, స్వచ్ఛమైన తాగునీరు, వ్యవసాయం తదితర రంగాలకు సంబంధించిన ఆలోచనలను విద్యార్థులు వివరించారు. నిపుణులు విద్యార్థులకు విలువైన సూచనలు, మార్గదర్శకత్వం అందించారు.ఈ సందర్భంగా ఆర్‌టీఐహెచ్ విజయవాడ ముఖ్య కార్యనిర్వహణ అధికారి డా. హరి బాబు మాట్లాడుతూ యువతలో సృజనాత్మక ఆలోచనలు, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఆర్‌టీఐహెచ్ అందిస్తున్న అవకాశాలను వివరించారు. వినూత్న ఆలోచనలను ఆచరణలోకి తీసుకువచ్చి భవిష్యత్‌లో పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు.ఐదు రోజుల శిక్షణా శిబిరం విద్యార్థులకు ఆవిష్కరణలు, పారిశ్రామిక ఆలోచనలు, శిక్షణ, మార్గదర్శకత్వానికి మంచి వేదికగా నిలిచింది. కార్యక్రమం విజయవంతం కావడంలో ఆర్‌టీఐహెచ్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు: పెన్ పవర్, ఆగస్ట్, 21,**

సమస్యలను పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, జర్నలిస్టుల సంక్షేమానికి కూడా ప్రభుత్వం కట్టుబడి ఉందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. ప్రజలకు నేరుగా అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

<u>జర్నలిస్టుల సంక్షేమానికి ప్రాధాన్యం</u>

అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో జర్నలిస్టుల సంక్షేమంపై తాను ప్రస్తావించిన అంశాలను ఎమ్మెల్యే వివరించారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభంగా జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారని అన్నారు. తక్కువ వేతనాలతో, ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు భద్రత, ఆరోగ్య రక్షణ, గృహ వసతి కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులకు హౌసింగ్ సదుపాయం, హెల్త్ కార్డులు కల్పించాలని అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. అమరావతి రాజధాని ప్రాంతంతో పాటు ప్రతి జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు లేదా హౌసింగ్ సదుపాయం కల్పించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలించాలని కోరినట్లు చెప్పారు.గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టారని, జర్నలిస్టు కాలనీల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇచ్చారని గుర్తు చేశారు. గతంలో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేసి జర్నలిస్టుల సంక్షేమానికి మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం, జర్నలిస్టుల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. జర్నలిస్టుల హౌసింగ్, హెల్త్ కార్డుల అంశాలపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటుందనే నమ్మకం ఉందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యే గళ్ళా మాధవిని కలిసి, అసెంబ్లీలో జర్నలిస్టుల సమస్యలను ప్రస్తావించినందుకు ధన్యవాదాలు తెలిపి సత్కరించారు.






# నేడు మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదిన వేడుకలకు ఏర్పాట్లు

**మచిలీపట్నం,పెన్ పవర్, ఆగస్టు 21**

మచిలీపట్నం నగరంలోని స్థానిక రేవతి సెంటర్‌లో వంగవీటి మోహన రంగా విగ్రహం వద్ద మెగాస్టార్ కొణిదెల చిరంజీవి 71వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.బుల్లెట్ ధర్మారావు ఆధ్వర్యంలో శనివారం (ఆగస్టు 22) ఉదయం 10 గంటలకు కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి వంగవీటి మోహన రంగా అభిమానులు, మెగా ఫ్యామిలీ అభిమానులు, మహిళలు, కూటమి నాయకులు, అభిమానులు, ప్రజలు కులమతాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ మేరకు రాధా రంగా మిత్రమండలి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ఐసీ రాంబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి పద్మనాభుని శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం - ఎమ్మెల్యే డా. బూర్ల రామాంజనేయులు





**గుంటూరు, పెన్ పవర్, ఆగస్ట్, 21,**

వట్టిచెరుకూరుమండలం,కారంపూడిపాడు గ్రామం వద్ద జల్లివాగులో పేరుకుపోయిన పూడికను తొలగించి, నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం లేకుండా చేయడంతో పాటు వర్షాకాలంలో ముంపు సమస్యలను తగ్గించే లక్ష్యంతో రూ.10 లక్షల వ్యయంతో జల్లివాగు పూడికతీత పనులకు శంకుస్థాపన చేసి, పనులను ప్రారంభించిన ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా. బూర్ల రామాంజనేయులుఈ సందర్భంగా శాసనసభ్యులు వారు మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారం చూపడమే తమ ప్రధాన లక్ష్యమని. జల్లివాగు పూడికతీతతో నీటి ప్రవాహం మెరుగుపడి, పరిసర ప్రాంతాల రైతులకు మరియు ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని,జల్లివాగులో పూడిక తొలగించడం ద్వారా నీటి ప్రవాహం సజావుగా సాగడంతో పాటు, వర్షాకాలంలో నీరు నిలిచిపోయే పరిస్థితులను గణనీయంగా తగ్గించేందుకు అవకాశం ఉంటుందని, రైతు సంక్షేమమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,రైతులు, సంబంధితఅధికారులు,అభిమానులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల రెడ్‌క్రాస్ భవనంలో ఉచిత హోమియో వైద్య శిబిరం



**బాపట్ల, పెన్ పవర్, ఆగస్టు 21:**

బాపట్ల పట్టణంలోని రెడ్‌క్రాస్ సొసైటీ భవనంలో శుక్రవారం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో, రెడ్‌క్రాస్ సొసైటీ సౌజన్యంతో ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు.శిబిరంలో ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్, జిల్లెలమూడి ప్రభుత్వ హోమియో వైద్యురాలు డాక్టర్ ఐనాపురపు భువనేశ్వరి రోగులను పరీక్షించి వైద్య సలహాలు అందించారు. అనంతరం అవసరమైన వారికి ఉచితంగా హోమియో మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ దీర్ఘకాలిక, తక్షణ వ్యాధులతో పాటు దీర్ఘకాలంగా తగ్గని మొండి వ్యాధులకు ప్రభుత్వ హోమియో వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. బాపట్ల పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఉచిత హోమియో వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ నారాయణ బట్టు, సిబ్బంది పాల్గొన్నారు.

# పూండ్లలో 133 కేసులపై ఎస్ఐఆర్ విచారణ




**బాపట్ల,( పెన్ పవర్) ఆగస్టు 21:**

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ లో భాగంగా బాపట్ల మండలం పూండ్ల గ్రామంలోని పోలింగ్ స్టేషన్ నంబర్ 5లో శుక్రవారం విచారణ కొనసాగుతోంది. లాజికల్ డిస్క్రెపెన్సీలు, మ్యాపింగ్ లేని కేసులకు సంబంధించి నోటీసులు అందుకున్న 133 మంది కేసులను తహసీల్దార్ సలీమా ఆధ్వర్యంలో అధికారులు విచారిస్తున్నారు. నోటీసులు అందుకున్న వ్యక్తులు విచారణకు హాజరై తమకు సంబంధించిన వివరాలు, అవసరమైన ఆధారాలను అధికారులకు సమర్పిస్తున్నారు. అధికారులు సమర్పించిన పత్రాలు, ఓటర్ల జాబితాలోని వివరాలను పరిశీలించి ప్రతి కేసును నిబంధనల ప్రకారం పరిశీలిస్తున్నారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ఓటర్ల వివరాల్లో ఉన్న లాజికల్ డిస్క్రెపెన్సీలు, మ్యాపింగ్‌కు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ఈ విచారణ చేపట్టారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా, ఓటర్ల జాబితా పారదర్శకంగా, తప్పులు లేకుండా రూపొందించడమే లక్ష్యంగా అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సలీమా సంబంధిత కేసులను పరిశీలిస్తూ, నోటీసులు అందుకున్న వ్యక్తుల నుంచి వివరాలు, ఆధారాలను స్వీకరించి వాటిని రికార్డులతో సరిపోల్చి పరిశీలిస్తున్నారు. అవసరమైన ఆధారాలను సమర్పించడం ద్వారా తమ కేసులను సక్రమంగా పరిష్కరించుకునే అవకాశం కల్పిస్తున్నారు. పూండ్ల పోలింగ్ స్టేషన్ పరిధిలో కొనసాగుతున్న ఈ విచారణలో 133 కేసులను ఒక్కొక్కటిగా పరిశీలించి, అర్హత మరియు అందుబాటులో ఉన్న ఆధారాల ఆధారంగా తదుపరి చర్యలు చేపట్టనున్నారు. సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా మరింత ఖచ్చితత్వంతో రూపొందించేందుకు ఈ విచారణ కీలకంగా మారింది.

## ఇంటింటికీ తెలుగుదేశం 2 ఏళ్ల నమ్మకం" ఎమ్మెల్యే డా.బూర్ల రామాంజనేయులు



**గుంటూరు, పెన్ పవర్, ఆగస్ట్, 21,**

కోవెలమూడి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు.గత రెండేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి, కరపత్రాలు పంపిణీ చేశారు. రైతులకు 10 వేల సబ్సిడీతో 12 స్ప్రేర్ లను ఎమ్మెల్యే అందించారు. అనంతరం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, కూటమి ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు వారు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల అమలతో ప్రజాస్వామ్య పాలనలో బీసీల భాగస్వామ్యం మరింత పెరగనుందని, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచే సంక్షేమం రాజకీయ ప్రాతినిధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని, బీసీలకు 34% రిజర్వేషన్లు కేవలం ఒక ఎన్నికల హామీ కాదు, బీసీలకు రాజకీయంగా సాధికారత కల్పించాలనే కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అని, బీసీలకు న్యాయం, అవకాశం, అధికారం అనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, మహిళలు మరియు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.



## ఆడ దోమలు మాత్రమే రక్తం ఎందుకు పీలుస్తాయి? ఈ ఆసక్తికర విషయాలు తెలుసా?

దోమలు తమ ఆకలి తీర్చుకోవడానికి మన రక్తాన్ని పీల్చవని మీకు తెలుసా?
ముఖ్యంగా మగ దోమలు రక్తాన్ని పీల్చవు. కేవలం ఆడ దోమలే రక్తాన్ని తీసుకుంటాయి.
అసలు ఆడ దోమలకు మన రక్తం ఎందుకు అవసరమో తెలుసా?

**బాపట్ల:(పెన్ పవర్), ఆగస్టు 21**

బాపట్లలో ఆడ దోమలు మాత్రమే రక్తం ఎందుకు పీలుస్తాయి? ఈ ఆసక్తికర విషయాలు తెలుసా?వర్షాకాలంలో దోమల బెడద పెరుగుతుంది. దోమ కుట్టిన చోట దురద, మంట, వాపు వంటి సమస్యలు వస్తుంటాయి. అయితే దోమలు అసలు మనుషులు, జంతువుల రక్తాన్ని ఎందుకు పీలుస్తాయో ఎప్పుడైనా ఆలోచించారా? ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. అన్ని దోమలు రక్తం పీల్చవు. అంతేకాదు, రక్తం వాటికి ప్రధాన ఆహారం కూడా కాదు.ఆడ దోమలే రక్తం ఎందుకు పీలుస్తాయి? సాధారణంగా ఆడ దోమలు మాత్రమే మనుషులు, జంతువుల రక్తాన్ని పీలుస్తాయి. మగ దోమలు రక్తాన్ని పీల్చవు. మగ, ఆడ దోమలు రెండూ పూల మకరందం, మొక్కల రసంలోని చక్కెరలను తీసుకుని శక్తిని పొందుతాయి. అయితే ఆడ దోమలు ప్రధానంగా గుడ్లు పెట్టేందుకు, వాటిని అభివృద్ధి చేయడానికి అదనపు పోషకాలు అవసరం. రక్తంలో ఉండే ప్రొటీన్లు, ఇతర పోషకాలు గుడ్ల అభివృద్ధికి ఉపయోగపడతాయి. అందుకే ఆడ దోమలు మాత్రమే మనుషులు, జంతువులను కుడతాయి. రక్తం ద్వారా అవసరమైన పోషకాలను పొందిన తర్వాత గుడ్లను పెట్టేందుకు అనువైన ప్రదేశాన్ని వెతుక్కుంటాయి.

**దోమలు మనుషులను ఎలా గుర్తిస్తాయి?**

దోమలు మనుషులతో పాటు పక్షులు, ఇతర జంతువులను కూడా కుట్టగలవు. ఆహారం కోసం వాటిని గుర్తించడానికి పలు సంకేతాలను ఉపయోగిస్తాయి. మన శరీరం నుంచి వెలువడే కార్బన్ డయాక్సైడ్, శరీర వేడి, చర్మం నుంచి వచ్చే వాసనలు దోమలకు మన ఉనికిని గుర్తించడంలో సహాయపడతాయి. ముఖ్యంగా మనం శ్వాస తీసుకునేటప్పుడు విడుదల చేసే కార్బన్ డయాక్సైడ్ దోమలను ఆకర్షించే సంకేతాల్లో ఒకటి.

**దోమ కుట్టిన చోట దురద ఎందుకు వస్తుంది?**

ఆడ దోమ రక్తాన్ని పీల్చే సమయంలో చర్మంలోకి కొంత లాలాజలాన్ని విడుదల చేస్తుంది. ఈ లాలాజలంలోని పదార్థాలు రక్తం గడ్డకట్టకుండా, దోమ సులభంగా రక్తాన్ని పీల్చుకునేలా సహాయపడతాయి. మన శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ ఈ లాలాజలానికి ప్రతిస్పందిస్తుంది. దాంతో దోమ కుట్టిన చోట ఎర్రగా మారడం, దురద, వాపు వంటి లక్షణాలు కనిపిస్తాయి.




**అన్ని దోమలు వ్యాధులను వ్యాపింపజేస్తాయా?**

అన్ని దోమలు వ్యాధులను వ్యాపింపజేయవు. అయితే కొన్ని జాతుల దోమలు మనుషులకు ప్రమాదకరమైన వ్యాధులకు కారణమయ్యే సూక్ష్మజీవులను వ్యాప్తి చేయగలవు. దోమల ద్వారా వ్యాపించే ముఖ్యమైన వ్యాధుల్లో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా ఉన్నాయి. అందుకే ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం, దోమతెరలు లేదా దోమల నివారణ చర్యలు తీసుకోవడం ముఖ్యం.

# బీసీలకు 34% రిజర్వేషన్లు ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాచకొండ లక్ష్మయ్య



**గుంటూరు, పెన్ పవర్, ఆగస్ట్, 21,**

ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలకు (బీసీలు) తిరిగి 34 శాతం రిజర్వేషన్లు పునరుద్ధరిస్తూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐటీ మంత్రి లోకేష్ బాబు బీసీ మంత్రి సవితమ్మ కు తీసుకున్న నిర్ణయాన్ని లక్ష్మయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ సమాజం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ బీసీల వెన్నెముక అని ఈ నిర్ణయంతో మరోసారి రుజువైందని లక్ష్మయ్య పేర్కొన్నారు.

559, 560 జీవోలతో అప్పటి ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి బీసీల ద్రోహం 16,800 మంది నాయకత్వానికి గండి: గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల ఉపాధి రహిత, అణచివేత పాలనలో బీసీలకు కోలుకోలేని దెబ్బ తీశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దుర్మార్గంగా 559, 560 జీవోలను తీసుకొచ్చి, బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుండి దారుణంగా 24 శాతానికి కుదించింది. ఈ కుట్రపూరిత నిర్ణయం వల్ల రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 16,800 మంది బీసీ నేతలు స్థానిక సంస్థల్లో తమ రాజకీయ పదవులను, ప్రాతినిధ్యాన్ని కోల్పోయి వీధిన పడ్డారు. బీసీల హక్కులను కాలరాసిన జగన్మోహన్ రెడ్డి చరిత్రలో 'బీసీ ద్రోహి'గా మిగిలిపోయారు.

ఎన్టీఆర్ నాటిన విత్తనం చంద్రబాబు అందించిన ఫలం: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు స్థానిక సంస్థల్లో బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించి రాజకీయ భిక్ష పెడితే, దాన్ని నారా చంద్రబాబు నాయుడు గతంలోనే 34 శాతానికి పెంచి బీసీలను రాజకీయంగా బలోపేతం చేశారు. నేడు కూటమి ప్రభుత్వంలో మళ్లీ ఆ 34 శాతం రిజర్వేషన్లను పునరుద్ధరిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం ద్వారా "తెలుగుదేశం పార్టీ అంటేనే బీసీల పార్టీ" అని చంద్రబాబు మరోసారి నిరూపించారు.కార్పొరేషన్ల నిర్వీర్యం నాయకత్వంపై దాడి: గత జగన్ ప్రభుత్వం బీసీ సబ్-ప్లాన్ నిధులను దారిమళ్లించి, బీసీ కార్పొరేషన్లకు కనీస కార్యాలయాలు, నిధులు లేకుండా పూర్తిగా నిర్వీర్యం చేసింది. గత ఎన్నికల్లో బీసీ ఎమ్మెల్యే అభ్యర్థులను, కీలక నేతలను ఇష్టారాజ్యంగా నియోజకవర్గాలు మారుస్తూ (ట్రాన్స్‌ఫర్లు చేస్తూ) వారి స్థానిక నాయకత్వాన్ని, ఎదుగుదలను పూర్తిగా దెబ్బతీసే కుట్రలు చేశారు.సామాజిక న్యాయానికి తెలుగుదేశం పార్టీనే ఆదర్శం: రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఎంతో మంది అగ్రశ్రేణి బీసీ నాయకులు తెలుగుదేశం పార్టీ రాజకీయ పాఠశాల నుండి వచ్చినవారే. జాతీయ స్థాయిలో సామాజిక న్యాయానికి, బడుగు బలహీన వర్గాల ఆర్థిక, రాజకీయ ఎదుగుదలకు తెలుగుదేశం పార్టీ విధానాలే దేశానికే ఆదర్శంగా నిలిచాయి. బీసీలకు, తెలుగుదేశం పార్టీకి ఉన్నది విడదీయరాని రక్తానుబంధం జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు

## శని, ఆదివారాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ

**గుంటూరు, పెన్ పవర్,ఆగస్టు 21 :**

ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని శని,ఆదివారాల్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సి.యం.సాయికాంత్ వర్మ తెలిపారు. ఈ నెల 22, 23 తేదీలలోనూ, 29, 30 తేదీల్లోను ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలోభాగంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో సంబంధిత బూత్ లెవెల్ అధికారులు (బి.ఎల్.ఓ) ఆయా రోజుల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని అన్నారు. ముసాయిదా ఓటరు జాబితా బి.ఎల్.ఓల వద్ద లభ్యంగా ఉందని, ఓటర్లు తమ ఓటు వివరాలను ముసాయిదా ఓటరు జాబితాలో పరిశీలించుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో కొత్తగా పేరు నమోదుచేసుకొనుటకు, వివరాల్లో మార్పులు, చేర్పులు, సవరణలు చేయుటకుసంబంధిత పోలింగ్ కేంద్రంలో బిఎల్ఓలను సంప్రదించి ఫారం 6, 7 లేదా 8 అందించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ ప్రత్యేక కార్యక్రమాన్నిసద్వినియోగం చేసుకుని తమ ఓటును పదిలపరచుకోవాలని కోరారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమానికి వచ్చే వారికి స్పష్టమైన సమాచారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



## 629 ఏఈఈ పోస్టులకు 1.05 లక్షలమంది అభ్యర్థులు సీఎండీ పి.పుల్లారెడ్డి

**విజయవాడ, పెన్ పవర్,ఆగస్టు 21:**

రాష్ట్ర విద్యుత్ సంస్థల్లో 629 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఎలక్ట్రికల్) పోస్టుల భర్తీకి ఈ నెల 23 నుంచి 27 వరకు కంప్యూటర్ ఆధారిత పరీక్షలు నిర్వహించనున్నట్లు ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలకు సుమారు 1.05 లక్షల మంది అభ్యర్థులు హాజరుకానున్నారని వెల్లడించారు.

పరీక్షలను పూర్తి పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రోజుకు రెండు షిఫ్టుల్లో పరీక్షలు జరుగుతాయని, ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామని



పేర్కొన్నారు.అభ్యర్థులు ఒరిజినల్ హాల్‌టికెట్‌తో పాటు ఆధార్, పాన్, ఓటర్ ఐడీ, పాస్‌పోర్ట్ లేదా డ్రైవింగ్ లైసెన్స్‌లో ఏదైనా ఒక ఫొటో గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో ఫేస్ వెరిఫికేషన్, మెటల్ డిటెక్టర్‌తో తనిఖీలు చేపడతామని తెలిపారు.మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు, కాలిక్యులేటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు, పుస్తకాలు, కాగితాలను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబోమన్నారు. ఉద్యోగం ఇప్పిస్తామంటూ దళారులు చేసే ప్రచారాన్ని నమ్మవద్దని, ఏఈఈ నియామకాలకు సంబంధించి అధికారిక ప్రకటనలను మాత్రమే విశ్వసించాలని సీఎండీ పి.పుల్లారెడ్డి సూచించారు

## కష్టపడి పనిచేసిన కూలీ డబ్బులు అడిగితే మహిళపై దాడి... కుల దూషణలు...

### మహిళలపై దాడులు, కుల దూషణలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమవుతోందా?

**బాపట్ల:( పెన్ పవర్); ఆగస్టు21** బాపట్లలోమండలం కొండుబట్లవారిపాలెం గ్రామానికి చెందిన చేబ్రోలు లక్ష్మి, భర్త శేఖర్ బాబు జీవనోపాధి కోసం పొగాకు పచ్చిగా ఉన్న సమయంలో వాటిని ఒకచోటకు చేర్చే కూలీ పనికి వెళ్లారు. తాను కష్టపడి పనిచేసిన పనికి సంబంధించిన కూలీ డబ్బులు తీసుకోవడానికి ప్రకాశం జిల్లా, పొన్నలూరు మండలం, ముప్పాళ్ల గ్రామానికి వెళ్లిన సమయంలో తనపై దాడి చేసి, దుర్భాషలాడి, కులం పేరుతో దూషించారని బాధితురాలు ఆరోపిస్తున్నారు.బాధితురాలి వివరాల ప్రకారం దేవరపల్లి హరికృష్ణ రెడ్డి, పత్తిపాటి కొండలరావు ఇద్దరూ కలిసి తనపై దాడి చేసి, కులం పేరుతో దూషిస్తూ, "నీవు పనిచేసిన డబ్బులు నీకు ఇవ్వము.. నీకు దిక్కున్న చోట చెప్పుకో.. ఇది మా ఊరు.. మమ్మల్ని నువ్వు ఏమి చేయలేవు" అంటూ బెదిరించినట్లు ఆమె ఆరోపిస్తున్నారు.గురువారం మధ్యాహ్నం సుమారు 12:30 గంటల సమయంలో పొంగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగినట్లు బాధితురాలు పేర్కొంటున్నారు.కష్టపడి పనిచేసిన కూలీ డబ్బులు అడగడానికి వెళ్లిన ఒక మహిళ

# పైప్‌లైన్ పనులపై ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చొరవ

## రెండు రోజుల్లో పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశం







**చిలకలూరిపేట , పెన్ పవర్, ఆగస్టు 21 :**
చిలకలూరిపేట : పట్టణంలో చేపట్టిన పైప్‌లైన్ మార్పిడి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పైప్‌లైన్ మార్పిడికి సుమారు ఐదు రోజుల సమయం పడుతుందని అధికారులు తొలుత తెలపగా, దీనివల్ల ప్రజలకు తీవ్ర తాగునీటి ఇబ్బందులు ఎదురవుతాయన్న విషయాన్ని ఆయన వెంటనే పరిగణనలోకి తీసుకున్నారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని పనులను ఏమాత్రం ఆలస్యం చేయకుండా వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలతో మున్సిపల్ యంత్రాంగం వేగంగా స్పందించింది. ఆయన ఆదేశాల మేరకు పనుల వేగాన్ని పెంచి, కేవలం రెండు రోజుల్లోనే పైప్‌లైన్ మార్పిడి ప్రక్రియను పూర్తి చేసి ప్రజలకు తాగునీటి సరఫరాను పునరుద్ధరిస్తామని మున్సిపల్ ఇంజనీరింగ్ డీఈ రహీం తెలిపారు.

# ఓల్డ్ గుంటూరులో పోలీసుల కార్డన్ సెర్చ్



**గుంటూరు: పెన్ పవర్, ఆగస్ట్, 21,**
అసాంఘిక కార్యకలాపాల నిర్మూలన, నేర నియంత్రణ, ప్రజల భద్రతే లక్ష్యంగా గుంటూరు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఓల్డ్ గుంటూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇజ్రాయిల్‌పేట, మణిపురం ఫ్లైఓవర్ సమీప ప్రాంతాల్లో విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు ఈస్ట్ సబ్ డివిజన్ డీఎస్పీ సీతారాం పర్యవేక్షణలో ఈ తనిఖీలు చేపట్టారు. కొత్తపేట, లాలాపేట, ఓల్డ్ గుంటూరు పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, ఎస్‌టీఎఫ్ సిబ్బంది పాల్గొని అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వాహనాల పత్రాల పరిశీలనలో 46 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోకు సంబంధించిన పత్రాలు అసంపూర్తిగా లేదా సక్రమంగా లేనట్లు గుర్తించి నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టారు. డ్రగ్స్‌పై అవగాహన కార్డన్ సెర్చ్ అనంతరం 'సంకల్పం' కార్యక్రమంలో భాగంగా సుమారు 150 మంది స్థానికులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై పోలీసులు అవగాహన కల్పించారు. డ్రగ్స్, గంజాయి, మత్తు ఇంజెక్షన్లు, మత్తు మాత్రల వల్ల కలిగే ఆరోగ్య, కుటుంబ, సామాజిక నష్టాలను వివరించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం, కలిగి ఉండటం, విక్రయించడం, అక్రమ రవాణాకు పాల్పడితే ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. అనుమానాస్పద మాదకద్రవ్యాల విక్రయాలు, రవాణాపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. అనంతరం 'సంకల్పం' ప్రతిజ్ఞ చేయించారు. నేర నియంత్రణ, డ్రగ్స్ అక్రమ రవాణా నివారణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడికి కార్డన్ సెర్చ్‌లు, వాహన తనిఖీలు, ప్రత్యేక నిఘా, అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించి సురక్షిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.



## శ్రావణమాసం శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా అత్యంత వైభవంగా మహిళలు సమర్పించిన

పల్నాటి ఆరాధ్య దైవం కారంపూడి గ్రామ దేవత ఎంతో ప్రసిద్ధి చెందిన అంకాలమ్మ తల్లికి బోనాలు కుంకుమ బండ్లు కార్యక్రమం
ముఖ్య అతిథిగా పాల్గొన్న జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కుమారుడు గౌతమ్ రెడ్డి
ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన కుంకుమ బండ్లు
మొక్కుబడులు చెల్లించుకున్న కాపు సంఘం కమిటీ, ఇండ్ల కనకయ్య, కోరే అమరయ్య









**పెన్ పవర్ కారంపూడి వెంకటేష్ పెనుగొండ్ల ఆగస్టు :-- 21**
మండల కేంద్రమైన కారంపూడి పట్టణంలో శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకుని మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాల సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించిన మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను అలంకరించి నెత్తిన పెట్టుకుని మంగళవాయిద్యాల నడుమ శ్రీ వీరుల అంకాలమ్మ తల్లి దేవస్థానానికి ఊరేగింపుగా తరలివెళ్లారు.
ముఖ్యఅతిథిగా జూలకంటి బ్రహ్మానందరెడ్డి కుమారుడు గౌతమ్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు తదుపరి కుంకుమ బండ్లు కార్యక్రమం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.
మహిళలు బోనాలతో ఆలయానికి చేరుకునే సమయంలో మంగళవాయిద్యాలు, భక్తిగీతాలతో పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఆలయానికి చేరుకున్న మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.
అమ్మవారి కృపతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, కుటుంబాల్లో శాంతి, సౌభాగ్యం, ఆయురారోగ్యాలు కలగాలని మహిళలు ప్రార్థించారు. వరలక్ష్మీ వ్రతం అనంతరం బోనాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తున్న నేపథ్యంలో మహిళలు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, పసుపు, కుంకుమలతో అలంకరించుకుని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. చిన్నారులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో దేవస్థానం పరిసరాలు సందడిగా మారాయి. మంగళవాయిద్యాల డప్పుల మోత డిజె సాంగ్స్ నడుమ సాగిన బోనాల కార్యక్రమం. ఈ కార్యక్రమంలో కారంపూడి మండల కూటమి నాయకులు నాయకులు భక్తులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

# బీసీలకు 34 శాతం రిజర్వేషన్.. కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు



**చిలకలూరిపేట , పెన్ పవర్, ఆగస్టు 21 :**
చిలకలూరిపేట : రాష్ట్రంలోని బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయంపై చిలకలూరిపేట నియోజకవర్గ బీసీ సెల్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. బీసీల సంక్షేమం, అభివృద్ధి, రాజకీయ సాధికారత కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని నాయకులు అభినందించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత, చిలకలూరిపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం 34 శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని నాయకులు పేర్కొన్నారు. అలాగే రెండు ఎమ్మెల్సీ పదవుల్లో ఒకదానిని వడ్డెర సామాజిక వర్గానికి చెందిన రమాదేవికి, మరో పదవిని దళిత వర్గానికి చెందిన సీనియర్ నాయకుడు వర్ల రామయ్యకు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బీసీ, ఎస్సీ వర్గాలకు రాజకీయంగా సముచిత ప్రాధాన్యత కల్పించడం సామాజిక న్యాయానికి నిదర్శనమన్నారు. గత ప్రభుత్వం స్థానిక సంస్థల రిజర్వేషన్లను తగ్గించడం ద్వారా సుమారు 16 వేల మంది బీసీ బిడ్డలు ప్రజా పదవులకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని నాయకులు విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం 34 శాతం రిజర్వేషన్‌ను పునరుద్ధరించడం ద్వారా బీసీల రాజకీయ భవిష్యత్తుకు భరోసా కల్పించిందన్నారు. బీసీలకు విద్య, ఉద్యోగాలు, ఉపాధి, రాజకీయ రంగాల్లో మరిన్ని అవకాశాలు కల్పించడంతో పాటు వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. "బీసీలకు అండగా కూటమి ప్రభుత్వం.. బీసీల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం" అని నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు తన్నీరు పుల్లారావు అన్నారు.
ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ కరీముల్లా, పట్టణ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పఠాన్ సమద్ ఖాన్, మద్దుమాల రవి, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు అవ్వారు లక్ష్మణ్, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు అద్దంకి అనిత బాయ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అనంత వీర కుమారి, క్లస్టర్ ఇంచార్జ్ ముల్లా కరీముల్లా, కో క్లస్టర్ ఇంచార్జ్ నందం చంద్రశేఖర్, యూనిట్ ఇంచార్జ్ అమ్మనబ్రోలు మాధవ సింగ్, కాటాబత్తిన శ్రీనివాసరావు, తెప్పలి కాసులమ్మ, మిద్దెల పూర్ణ సింగ్, ఉదయ్ సింగ్, బీసీ సెల్ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఓటరు జాబితా సవరణ స్పెషల్ క్యాంపైన్ డ్రైవ్ : కమిషనర్ పి. శ్రీహరి బాబు

**చిలకలూరిపేట , పెన్ పవర్, ఆగస్టు 21 :**
చిలకలూరిపేట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశాల మేరకు పురపాలక సంఘ పరిధిలో ఓటరు జాబితా సవరణ స్పెషల్ క్యాంపైన్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు తెలిపారు. ఈ కార్యక్రమం ఆగస్టు 22, 23, 29 మరియు 30 తేదీలలో (శని, ఆదివారాలు) ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు పట్టణ పరిధిలోని అన్ని పోలింగ్ బూత్‌లలో జరుగుతుందని పేర్కొన్నారు. నిర్దేశిత సమయాల్లో అన్ని పోలింగ్ స్టేషన్లలో బూత్ స్థాయి అధికారులు , గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్లు అందుబాటులో ఉంటారని వెల్లడించారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని కొత్త ఓటు నమోదు, వివరాల సవరణలు మరియు మరణించిన వారి పేర్ల తొలగింపు కోసం దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ పి. శ్రీహరి బాబు విజ్ఞప్తి చేశారు.

# సంయోచితమైన సహాయం అందిస్తున్న ఇనకొల్లు పోలీసురావు



**బాపట్ల:( పెన్ పవర్), ఆగస్టు21**
బాపట్ల జిల్లాలో బాపట్ల మండలలో సంయోచితమైన సహాయాన్ని అందిస్తున్న కరుణ జీవన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇన కొల్లు పోలీసురావు ఈరోజు కంకటపాలెం గ్రామంలో ఇల్లు కాలిపోయిన వారికి దుస్తులు, నిత్యవసర సరుకులు, బియ్యం మొదలగునవి అందించామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహితుడు బొంత శామ్యూల్ త్యాగరాజు సహకారంతో ఈ సహాయాన్ని అందించామని ఆయన తెలిపారు. ఇల్లు కాలిపోయిన జుట్టురి శ్రీనివాసరావు, ఓ చూరి పిచ్చయ్య రెండు కుటుంబాలకు చేయూతనిచ్చారుమరియు ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం అందరు బాధ్యత అన్నారు. బాపట్ల జిల్లాలో ఎక్కడ అగ్ని ప్రమాదం జరిగిన శామ్యూల్ త్యాగరాజ్ తనవంతు సహకారాన్ని అందిస్తున్నారని అందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరుణ జీవన్ మినిస్ట్రీస్ కోశాధికారి కనపర్తి రాజారావు, శ్రీనివాసరావు, కోటయ్య రచనలు పాల్గొన్నారు

## అబ్దుల్ కలాం ఫౌండేషన్ ద్వారా

# పేద మహిళకు బియ్యం సాయం.

## మహిళకు బియ్యం అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు.



**బాపట్ల:( పెన్ పవర్ ), ఆగస్టు21**
బాపట్ల జిల్లాలో కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం పంచాయతీ ఎం.వి రాజుపాలెం గ్రామంలో నివసిస్తున్నాటువంటి ఒక నిరుపేద మహిళకు ఫౌండేషన్ ప్రెసిడెంట్ పఠాన్ అహ్మద్ బాష 10 కేజీల బియ్యంను అందజేశారు. ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందన్నారు. దాతలు,సభ్యుల సహకారంతో క్రమం తప్పకుండా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎం. డి అయూబ్ (రిటైర్డ్ ఆర్మీ) చందోలు,మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ బాష , షేక్ ఇబ్రహీం ,బహదూర్ భాష,షేక్ బాజీ ఆర్మీ రిటైర్డ్ ,కట్టా అంకారావు తదితరులు పాల్గొన్నారు.

# వెదుళ్లపల్లిలో 30 సీట్లతో బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ కోర్సు

## దివ్యాంగుల సంక్షేమ శాఖ..ఎస్ వెంకటరమణప్ప..



**బాపట్ల: (పెన్ పవర్), ఆగస్ట్, 21,**
వినికిడి లోపం ఉన్న ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థుల ఉన్నత విద్య కోసం బాపట్ల జిల్లా వెదుళ్లపల్లిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసినట్లు విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సంచాలకులు ఎం. వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.
202627 విద్యా సంవత్సరానికి 30 సీట్లతో బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్) కోర్సును, ఏఐ సర్టిఫికేషన్ కోర్సుతో అందించనున్నట్లు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వినికిడి లోపం ఉన్న విద్యార్థుల నుంచి ఆగస్టు 23, 2026 వరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అర్హతలు, దరఖాస్తు విధానం తదితర వివరాల కోసం 9000013633, 9948372899 నంబర్లను సంప్రదించవచ్చని విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ గుంటూరు జిల్లా సహాయ సంచాలకులు ఎస్. వెంకటరమణప్ప ఒక ప్రకటనలో తెలిపారు.

# కృష్ణ ,గుంటూరు ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పి డి ఎఫ్ అభ్యర్థిగా ఎం హనుమంతరావుని బలపరుద్దాం.







**బాపట్ల:( పెన్ పవర్) , ఆగస్టు 21**
కృష్ణ గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పిడిఎఫ్ తరఫున ఎం హనుమంతరావుని బలపరుద్దాం అనే అంశంపై బాపట్ల స్థానిక ఎం ఎస్ ఆర్ కళ్యాణ మండపం నందు పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ బాపట్ల జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు జడ వినయ్ కుమార్ అధ్యక్షత వహించగామాజీ ఎమ్మెల్సీ కె స్ లక్ష్మీనారాయణ, రాష్ట్ర యుటిఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర యుటిఎఫ్ అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హనుమంతరావు గారిని బలపరుద్దాం మంచి సేవలను అందించగలరని మాట్లాడారు. మాజీ ఎమ్మెల్సీ కె స్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించడానికి హనుమంతరావు సరైన అభ్యర్థి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యుటిఎఫ్ ప్రతినిధులు కే శ్రీనివాసరావు, ప్రేమ్ కుమార్, పాపారావు మరియు జెవివి నుండి రామారావు, భాస్కరరావు, ప్రైవేట్ టీచర్స్ నాయకులు సూర్యారావు, ప్రజా సంఘాల నుండి బాబూరావు, గంగయ్య, జిల్లా కమిటీ బాధ్యులు అడుగుల శ్రీనివాసరావు, రవిబాబు, సుబ్రహ్మణ్యం, ఎం వెంకటేశ్వర రెడ్డి, జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిలర్స్ , ఆడిట్ కమిటీ కన్వీనర్ మద్దాల సురేష్, మండల, పట్టణ శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు